క్లుప్తంగా

మెరుగైన చికిత్స అందించాలి

నూజివీడు: ఏరియా ఆస్పత్రికి వచ్చే పేద వర్గాల రోగులకు మెరుగైన చికిత్సను అందించాలని ఎమ్మెల్యే మేకావెంకట ప్రతాప్ అప్పారావు సూచించారు. స్థానిక ఏరియా ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరియా ఆస్పత్రికి అవసరమైన అత్యవసర మందుల కొనుగోలు, మోటార్ల రిపేర్లు, చిన్నచిన్న మరమ్మతులు, పెయింట్ పనులు తదితర వాటికి రూ.3 లక్షలతో చేపట్టాలని ఈ సమావేశంలో తీర్మానించారు. సూపరింటెండెంట్ డాక్టర్ ఆర్ నరేంద్రసింగ్, కమిటీ సభ్యులు బసవరాజు నగేష్, పలువురు సభ్యులు, వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

'లయన్స్' సేవలు అభినందనీయం

చాట్రాయి: లయన్స్ క్లబ్ అందిస్తున్న వైద్య సేవలు అభినందనీయమని ఏపీ కో ఆపరేటివ్ యూనియన్ రాష్ట్ర చైర్మన్ దేశిరెడ్డి రాఘవరెడ్డి తెలిపారు. మండలంలోని ఆరుగొలనుపేట గ్రామంలో గురువారం లయన్స్ క్లబ్ విస్సన్నపేట వారి ఆధ్వర్యంలో పుట్టగుంట సతీష్ హెల్త్ ఫౌండేషన్ సహకారంతో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరంలో ఆయన పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లో కార్పొరేట్ ఆస్పత్రుల డాక్టర్లతో ఉచితంగా గుండె, కిడ్నీ, కళ్లు. దంత వైద్య సేవలందించడం హర్షణీయమన్నారు. డాక్టర్లు కామినేని అచ్యుత బాబు, పుట్టగుంట సతీష్ కుమార్, లయన్స్ క్లబ్ సభ్యులు ఎన్టీ వెంకటేశ్వరావు, జగన్‌మోహన్‌రెడ్డి, లక్ష్మయ్య, ఎంపీటీసీ సభ్యుడు పోతురెడ్డి కృష్ణ పాల్గొన్నారు.

రూరల్ సీఐగా బాల సురేష్ బాబు



నూజివీడు: నూజివీడు రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా పోతాబత్తుల బాల సురేష్‌బాబు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు పని చేసిన రాజులపాటి అంకబాబు ఏలూరు వీఆర్ కు వెళ్లగా, వీఆర్‌లో ఉన్న బాల సురేష్‌బాబు రూరల్ సీఐగా నియమితులయ్యారు. గతంలో ఈయన జంగారెడ్డిగూడెం, కుక్కునూరు సీఐగా పనిచేశారు. సీఐ మాట్లాడుతూ ప్రజలందరికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానన్నారు.

కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు హర్షణీయం

చాట్రాయి: ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు కృషితో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు హర్షణీయమని ఏపీ కోపరేటివ్ యూనియన్ రాష్ట్ర చైర్మన్ దేశిరెడ్డి రాఘవరెడ్డి స్పష్టం చేశారు. గురువారం మండల వైఎస్సార్ సీపీ నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. నూజివీడు నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా ట్రిపుల్ ఐటీ, కృష్ణా జలాలు, కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు చేశారని ఆయన చెప్పారు. తెలుగుదేశం హయాంలో నియోజకవర్గానికి కొత్తగా వచ్చింది ఏమీ లేదన్నారు. మండల వైఎస్సార్ సీపీ నాయకులు మిద్దె బాలకృష్ణ,చెలికాని బాబ్జీ, దామెర ప్రసాదు బాబు, కారంగుల వాసు, పుచ్చకాయల సుబ్బారెడ్డి, చల్లగుల్ల జగన్‌మోహనరావు, పరసా చెన్నారావు, మాదల నరసింహారావు, మోరంపూడి నాగేశ్వరావు, పుచ్చకాయల అప్పిరెడ్డి, పామర్తి నాగేశ్వరావు పాల్గొన్నారు.

నేడు కౌన్సిల్ సమావేశం

తిరువూరు: స్థానిక నగర పంచాయతీ కౌన్సిల్ సాధారణ సమావేశం శుక్రవారం ఉదయం జరుగుతుందని చైర్‌పర్సన్ గత్తం కస్తూరిబాయి తెలిపారు. పట్టణంలో చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులపై సమావేశంలో కౌన్సిలర్లతో చర్చించి తీర్మానించేందుకు ఎజెండా రూపొందించినట్లు తెలిపారు. అధికారులు, కౌన్సిలర్లు హాజరు కావాలని కోరారు.

దాడి కేసులో వ్యక్తుల అరెస్టు

నూజివీడు(ఆగిరిపల్లి): ఆగిరిపల్లి మండలం ఈదరలో దొండపాటి రమేష్(45) అనే దివ్యాంగుడిపై దాడి చేసి కర్రతో కొట్టి తీవ్రంగా గాయపరిచిన ముగ్గురు నిందితులను గురువారం అరెస్టు చేసినట్లు ఎస్ఐ నంబూరు చంటి బాబు తెలిపారు. షాపునకు వెళ్లి మద్యం తీసుకువచ్చేందుకు నిరాకరించడంతో దాడి చేసి కొట్టారు. ఈ సంఘటనలో నిందితులైన ఈదరకు చెందిన పులి సుమంత్ (20), దొండపాటి జోజిబాబు (22), బొకినాల సీతారామరాజు (19)లను అరెస్టు చేశారు. వీరిని కోర్టులో హాజరు పరచగా న్యాయమూర్తి 14 రోజుల రిమాండ్ విధించినట్లు ఎస్ఐ తెలిపారు.

జిల్లా స్థాయి పోటీలకు 9 మంది ఎంపిక

నూజివీడు: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి ఫుట్ బాల్ సెలెక్షన్ పోటీలలో ఆగిరిపల్లి మండలం తోటపల్లిలోని హీల్ ప్యారడైజ్ స్కూల్ నుంచి 9 మంది ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ బి.సాయిబాబు తెలిపారు. ఈ నెల 27న విజయవాడలోని ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియంలో నిర్వహించిన జిల్లా స్థాయి ఎంపిక పోటీల్లో 14 సంవత్సరాల లోపు విభాగంలో నలుగురు బాలికలు, ఒక బాలుడు, 17 సంవత్సరాల లోపు విభాగంలో ఒక బాలిక, ముగ్గురు బాలురు ఎంపికయ్యారన్నారు. ఈ సందర్భంగా కోచ్ ప్రేమ్ తేజ, హీల్ ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ప్రభుదాను, అథ్లెటిక్ కోచ్ శ్రీనివాసరెడ్డి, బాస్కెట్ బాల్ కోచ్ చాందిని పలువురు సంస్థ ప్రతినిధులు అభినందించారు.

తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

- తిరువూరు ఎమ్మెల్యే రక్షణనిధి
- అభివృద్ధి పనులకు శంకుస్థాపన



గంపలగూడెంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే రక్షణనిధి

గంపలగూడెం: గంపలగూడెంలో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకొంటున్నట్లు తిరువూరు ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి చెప్పారు. గంపలగూడెం-1, 2 సచివాలయాల పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం నిధులు రూ.40 లక్షలతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా తూర్పు ఎస్సీ ఏరియాలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజలు తన దృష్టికి తెచ్చిన తాగునీటి సమస్య, అంతర్గత రహదార్ల అభివృద్ధికి నిధులు కేటాయించామన్నారు. మూడు సిమెంట్ రహదార్లకు రూ.15 లక్షలు, కట్టిలేరు వద్ద నుంచి వాటర్ ట్యాంక్ వరకు పైపులైన్ ఏర్పాటు, బోరుతవ్వకం, మోటారు ఏర్పాటుకు రూ.25 లక్షలు కేటాయించామన్నారు. జల్‌జీవన్ మిషన్ ప్రోగ్రాం కింద గంపలగూడెంలో నూరు శాతం మంచినీటి సరఫరాకు మరో రూ.45 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. ఈ పథకంలో ప్రతి ఇంటికీ కుళాయి, అవసరమైన చోట కొత్త పైప్‌లైన్ల ఏర్పాటు చేస్తారన్నారు. సంక్షేమ పథకాల ద్వారా గడచిన నాలుగున్నర సంవత్సరాల్లో గంపలగూడెం రెండు సచివాలయాల పరిధిలో రూ.37 కోట్లు ఖర్చుచేశామన్నారు. అభివృద్ధి పనులకు రూ.5 కోట్లు ఖర్చు చేశామన్నారు. జగనన్న ఆరోగ్య రక్షప థకం ద్వారా ఆరోగ్య సిబ్బంది ప్రతి ఇంటికీ వెళ్లి వారు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యలను గుర్తించి ఆన్‌లైన్ నమోదు చేస్తారన్నారు. సీజనల్‌గా వచ్చే వ్యాధులనుంచి ప్రజల్ని బయట పడవేసేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనన్‌రెడ్డి ఈ పథకాన్ని అమల్లోకి తెచ్చారన్నారు. ప్యామిలీ డాక్టర్ పథకం ద్వారా ప్రతి ఇంటికీ ఆరోగ్యసిబంది మెరుగైన వైద్యసేవలను అందజేస్తున్నట్లు వివరించారు. రాజకీయాలకు, కులం, మతాలకు తావులేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అమలుచేయాలన్నది ముఖ్యమంత్రి ఆశయం అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమం పట్టని ప్రతిపక్షాలు అవాకులు, చెవాకులు పేలుతున్నారని ఎద్దేవా చేశారు. ఎంపీపీ గోగులమూడి శ్రీలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యులు కోట శామ్యూల్, సర్పంచ్ కోట పుల్లమ్మ, ఎంపీటీసీ సభ్యులు కొత్తగుండ్ల లావణ్య, మాజీ ఎంపీపీ కోట దాసు, వైఎస్సార్ సీపీ పట్టణశాఖ అధ్యక్షుడు కొత్తగుండ్ల నరశింహారావు, నాయకులు చెరుకు నర్సారెడ్డి, గోగులమూడి చెన్నకేశవరెడ్డి, బొల్లా కరుణాకర రావు, కోట సునీత, కోట సునీల, ఏఎంసీ వైస్‌చైర్మన్ సీహెచ్ వెంకటేశ్వరరావు, ఎంపీడీఓ వై.పిచ్చిరెడ్డి, తహసీల్దార్ బాలకృష్ణారెడ్డి, పంచాయతీ ఈఓజీ శ్రీనివాసరెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ స్వామినాయక్, పీఆర్ డీఈ చక్రవర్తి, ఏఈ పూర్ణచంద్రరావులు పాల్గొన్నారు.

వైద్య రంగానికి అధిక ప్రాధాన్యం

ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు



నూతన భవనాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు

నూజివీడు: పట్టణంలోని ఏరియా ఆస్పత్రిలో నిర్మిస్తున్న నూతన భవన నిర్మాణాన్ని మరో రెండు నెలల లోపు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు అన్నారు. రూ.21.25 కోట్లతో ఏరియా ఆస్పత్రిలో నిర్మిస్తున్న నూతన భవన నిర్మాణ పనులను గురువారం ఎమ్మెల్యే మేకా ప్రతాప్ పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వైద్యరంగాన్ని వేల రూపాయలు కేటాయించి అభివృద్ధి చేస్తుందన్నారు. దాదాపు 25 ఏళ్ల నుంచి ఇక్కడ 100 పడకల ఆస్పత్రి ఉందని, అయితే అది సరిపోని పరిస్థితుల్లో నూతన భవన నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. నిర్మాణం పూర్తికాగానే ఈ ఆస్పత్రిని 200 బెడ్లకు అప్‌గ్రేడ్ చేస్తామన్నారు. ఈ ఆస్పత్రిని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభిస్తారని తెలిపారు. ప్రతినెలా ఈ ఆస్పత్రిలో 200 పైగా శస్త్రచికిత్సలు జరుగుతున్నాయని, ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత 22 మంది స్పెషలిస్టు వైద్యులను నియమించి ప్రజలకు అన్ని రకాల వైద్యసేవలను అందిస్తున్నామన్నారు. ఇప్పటికే ఈ ఆస్పత్రిలో 20 బెడ్లతో డయాలసిస్ కేంద్రాన్ని నిర్వహిస్తున్నామని, మూడు జిల్లాల్లో ఎక్కడా ఇన్ని బెడ్లతో డయాలసిస్ కేంద్రం లేదని, కేవలం నూజివీడులోనే ఉందన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్లు పగడాల సత్యనారాయణ, ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఆర్.నరేంద్రసింగ్, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు శీలం రాము, వైఎస్సార్ సీపీ క్రిస్టియన్ మైనారిటీ విభాగం జిల్లా అధ్యక్షుడు పిళ్లా చరణ్, నాయకులు మేకల అనిల్, షేక్ గబ్బర్, పల్లె రవీంద్రరెడ్డి, షేక్ మస్తాన్, చేబత్తిన మున్నా, హరికోటి ప్రసాద్, సతీష్, కాలి సుగుణరావు, కళ్లేపల్లి ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

జై జై గణేశా..బై బై గణేశా



గంపలగూడెం తూర్పు ఎస్సీ ఏరియాలో వినాయకుని సేవలో ఎమ్మెల్యే రక్షణనిధి



మిట్టగూడెంలో రూ.2.79 లక్షలకు లడ్డూను కైవసం చేసుకున్న మల్లయ్యస్వామి



నరసింహరావుపాలెంలో వినాయక విగ్రహాన్ని ఊరేగిస్తున్న యువకులు



నూజివీడులో రూ.3.12 లక్షలకు లడ్డూను కైవసం చేసుకున్న కాశీ కృష్ణ దంపతులు

గంపలగూడెం: వినాయకుడి విగ్రహాల నిమజ్జనోత్సవం గురువారం పలుగ్రామాల్లో వైభవంగా జరిగింది. గంపలగూడెంలో కాపులవీధి, పంచాయతీ కార్యాలయం, కురమబజారు, తూర్పు, పడమర ఎస్సీ ఏరియాల్లో విగ్రహాలను, ఎన్టీఆర్‌కాలనీ తదితర పది విగ్రహాల నిమజ్జనం కోలాహలంగా జరిగింది.

వినాయకుని సేవలో ఎమ్మెల్యే రక్షణనిధి

తిరువూరు ఎమ్మెల్యే కే రక్షణనిధి గంపలగూడెం తూర్పు ఎస్సీ ఏరియాలో ఏర్పాటు చేసిన నవరాత్రి శిబిరంలో వినాయకునికి ప్రత్యేక పూజలుచేశారు. కాలనీ వాసులు, వైఎస్సార్ సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు ఎమ్మెల్యే వెంట ఉన్నారు.

చాట్రాయి: గణపతి నవరాత్రులు సందర్భంగా మండలంలోని నరసింహరావుపాలెం, చనుబండ, సూరంపాలెం దళితవాడ, చీపురుగూడెం గ్రామాల్లో గురువారం వినాయ నిమజ్జనాలు నిర్వహించారు.

నూజివీడు:వినాయక చవితి సందర్భంగా నిమజ్జనోత్సవాలు వైభవంగా జరుగు తున్నాయి. మిట్టగూడెంలో వినాయకుడి లడ్డూకి గురువారం వేలం నిర్వహించారు. దీనిలో గ్రామానికి చెందిన కొనకాలమల్లయ్యస్వామి 11 కిలోల లడ్డూను రూ.2.79 లక్షలకు దక్కించుకున్నాడు. గతేడాది రూ.1.92 లక్షలకు లడ్డూను దక్కించుకున్నారు. పట్టణంలోని మొగల్ చెరువు వద్ద ఉన్న మహా విఘ్నేశ్వర ఆలయంలో వినాయకుడి లడ్డూను నూజివీడుకు చెందిన కాశీ కృష్ణ దంపతులు రూ.3,12,116 లకు వేలంలో సొంతం చేసుకున్నారు.

అసమానతలపై అక్షరాయుధం సంధించిన జాషువా



తోటమూలలో జాషువా చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అతిథులు



తిరువూరులో జాషువా, భగత్‌సింగ్ చిత్రపటాల వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

గంపలగూడెం: సమాజంలో అసమానతలులాంటి రుగ్మతలపై తన పదునైన కవిత్వంతో ప్రజలను చైతన్యవంతం చేసిన గొప్ప సంఘ సంస్కర్త గుర్రం జాషువా అని పలువురు వక్తలుకొనియాడారు. మండలంలోని తోటమూల, పెనుగొలనుల్లో జాషువా జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి నివాళి అర్పించారు. తోటమూలలో హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ సొసైటీ ప్రతినిధులు గద్దల ఆదాం, ఎం.రంజిత్‌కుమార్, వి.శంకరాచారి, కొంగల మోజేస్ పాల్గొన్నారు. పెనుగొలనులో షిరిడి సాయిబాబా సేవా సమితి ఆధ్వర్యంలో జాషువా జయంతి ఘనంగా నిర్వహించారు.

తిరువూరు: ఆదర్శ కవి గుర్రం జాషువా, విప్లవ వీరుడు సర్దార్ భగత్‌సింగ్‌ల జయంతి కార్యక్రమాలను తిరువూరు సుందరయ్య భవన్, సుంకర వీరభద్రరావు భవన్‌లలో గురువారం నిర్వహించారు. ఇరువురి చిత్రపటాలకు నివాళులర్పించారు. సుందరయ్య భవన్లో పార్టీ నాయకులు గుళ్లపల్లి వెంకటరత్నం, మేకల నాగేంద్రప్రసాద్, ఆకుల రవి, వెంకటేశ్వరరావు, పంతంగి శ్రీనివాసరావు, సాంబారు వెంకటేశ్వర్లు, పాపారావు, సుంకర వీరభద్రరావు భవన్లో తూముకృష్ణయ్య,అశోక్, నాగులుమీరా, వెంకటేశ్వరరావు, ఉదయ్ పాల్గొన్నారు.

క్యాన్సర్ వ్యాధిపై అవగాహన అవసరం



మాట్లాడుతున్న సీడబ్ల్యూఎం శ్రీనివాస్

గుంటుపల్లి(ఇబ్రహీంపట్నం): క్యాన్సర్ వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని రైల్వే వ్యాగన్ వర్క్ షాపు చీఫ్ వర్క్ మేనేజర్ శ్రీనివాస్ అన్నారు. గుంటుపల్లి రైల్వే వ్యాగన్ వర్క్‌షాపులోని ఉద్యోగులు, కార్మికులకు క్యాన్సర్ వ్యాధిపై అవగాహన సదస్సు గురువారం నిర్వహించారు. క్యాన్సర్‌ను తొలిదశలో గుర్తిస్తే నివారణకు అవకాశం ఉందన్నారు. ఒమెగా క్యా న్సర్ హాస్పిటల్ వైద్యులు మహతిక్యాన్సర్ లక్షణాలు, నిర్ధారణ, నివారణ చర్యలపై అవగాహ న కల్పించారు. రైల్వే హాస్పిటల్ వైద్యాధికారి బి.సుమలత, కార్మికులు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు వివరించారు. ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

భగత్ సింగ్ దేశభక్తి యువతకు స్ఫూర్తి



మైలవరంలో భగత్‌సింగ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సీఐటీయూ నేతలు

మైలవరం: భారత దేశ స్వాతంత్ర్య సమరయోధుడు, ఉద్యమకారుడు, ఢిల్లీ వీధుల్లో ఎర్ర కాగితాలు చల్లి ప్రజలను జాగృతం చేసిన చైతన్య శీలి భగత్‌సింగ్ అని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. విప్లవం వర్ధిల్లాలి అనే నినాదాన్ని ఇచ్చి ప్రజల గుండెల్లో ఆంగ్లేయుల పాలనకు వ్యతిరేకంగా విప్లవ జ్వాలలను రగిలించిన విప్లవ మూర్తి భగత్ సింగ్ అని ఆయన చేసిన సేవలను కొనియాడారు. బ్రిటిష్‌వాళ్లపై తిరుగుబాటు చేసి 23 సంవత్సరాల వయస్సుకే ఉరి కొయ్యను ముద్దాడిన వీరుడన్నారు. భగత్ సింగ్ ఆశయాలు, ఆలోచనలు, ఆవేశం, పోరాట పటిమ, పట్టుదల, దేశభక్తి యువతకు స్ఫూర్తిదాయకమన్నారు. ఈ సందర్భంగా భగత్ సింగ్‌కు నివాళులర్పించారు.

సీఐటీయూ ఆధ్వర్యంలో..

మైలవరం ప్రభుత్వ బాలికల వసతి గృహంలో భగత్ సింగ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. భగత్‌సింగ్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి సీహెచ్. సుధాకర్, మైలవరం మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎం. చరణ్, ఏ.అజయ్, నాయకులు కుమార్, విద్యార్థినులు పాల్గొన్నారు.

పెనుగొలను(గంపలగూడెం): మండలంలోని పెనుగొలనులో గురువారం షిరిడిసాయిబాబా సేవా సమితి ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధుడు విప్లవకారుడు భగత్‌సింగ్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య కోసం చిన్నవయస్సులో ఉరికంభం ఎక్కి ప్రాణాలు కోల్పోయిన భగత్‌సింగ్ ఎంతో మందికి ఆదర్శంగా నిలిచారంటూ సాయిబాబా సేవా సమితి సభ్యుడు వి.యజ్ఞకృష్ణ అన్నారు. పలువురు మహిళా సభ్యులు పాల్గొన్నారు.

ముమ్మరంగా ఆరోగ్య సురక్ష సర్వే



ఆరోగ్య సురక్ష సర్వే నిర్వహిస్తున్న సిబ్బంది

తిరువూరు: జగనన్న ఆరోగ్య సురక్షసర్వే కార్యక్రమం మండలంలో ముమ్మరంగా సాగుతోంది. పట్టణ పరిధిలోని 20 వార్డుల్లో అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ వైద్యుల పర్యవేక్షణలో సచివాలయ ఆరోగ్య కార్యదర్శులు, ఆశావర్కర్లు, వలంటీర్లు ఇంటింటికీ తిరిగి వివరాలు నమోదు చేస్తున్నారు. దీర్ఘకాలిక రోగులు, రక్తపోటు, మధుమేహం తదితర వ్యాధుల బారిన పడినవారి డేటాను సేకరిస్తున్నారు. ఆరోగ్య సురక్ష యాప్‌లో ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయడంతో పాటు అక్టోబర్ 17న తిరువూరు జెడ్పీ బాలికోన్నత పాఠశాలలో జరిగే జగనన్న ఆరోగ్య సురక్ష ప్రత్యేక వైద్య శిబిరంలో అందించే సేవలను వివరిస్తున్నారు. రాజుగూడెం, చౌటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని గ్రామాల్లో కూడా ఈ సర్వే జరుగుతోంది.

సమాజాన్ని శాంతి వైపు నడిపించిన ప్రవక్త

ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్



తిరువూరులో ముస్లింల శాంతి ర్యాలీ



ప్రసాదం అందిస్తున్న పీఠాధిపతి ఖాజామొహిద్దీన్

మైలవరం: సమస్త మానవాళికి ప్రేమ, సహనం, సోదరభావం, దానశీలత, శాంతి, సామరస్యాలను బోధించి, సమాజాన్ని శాంతి వైపు నడిపించిన దివ్య చరితుడు మహ్మద్ ప్రవక్త అని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తోటి వారికి విశ్వాసం, నమ్మకం, సంరక్షణ, కరుణతో సేవ చేసినపుడు ప్రవక్త లక్ష్యం నెరవేరుతుందన్నారు. విశ్వప్రవక్త ప్రవచనాలు సర్వమానవాళి జీవన శైలికి హితోపదేశాలన్నారు. మహ్మద్ ప్రవక్త జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని సన్మార్గంలో నడుస్తూ ఆయన బోధనలు సార్థకం చేయాలని కోరారు. ఈ సందర్భంగా ముస్లిమ్ సోదరులకు మిలాద్ ఉన్ నబీ శుభాకాంక్షలు తెలిపారు.

ఘనంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు

కొండపల్లి(ఇబ్రహీంపట్నం): ముస్లింల ఆరాధ్య దైవం మహ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా ఈద్ మిలాద్ ఉన్ నబీ వేడుకలు కొండపల్లిలో గురువారం ఘనంగా నిర్వహించారు. షాబూఖారీ మసీదు వద్ద మతగురువు మహ్మద్ ఆల్తాఫ్ రజా మహ్మద్ ప్రవక్త చిహ్నం (ముమే ముబారక్) ప్రదర్శించారు. జామీయా మసీదు వద్ద మతగురువు జాకీర్‌మౌలానా జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహ్మద్ ప్రవక్త ప్రపంచ శాంతికోసం అల్లాహ్ శాంతిదూతగా వచ్చారన్నారు. మానవాళి మనుగడకు ఆయన సూచించిన శాంతిమార్గం ముఖ్య సందేశం అన్నారు. అనంతరం పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు.

ఎ.కొండూరు: మండలంలోని చీమలపాడు, కృష్ణారావుపాలెం, ఎ.కొండూరు, కంభంపాడు గ్రామాల్లో గురువారం ముస్లింలు జగత్ ప్రవక్త మహమ్మద్ ముస్తఫా సల్లాల్లాహు అలైహివ సల్లం వారి జన్మదిన వేడుకలు ఈద్ మీలాదునబీ పర్వదినాన్ని సంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని మసీదుల్లో మత గురువుల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి తెల్లవార్లు జాగారం చేశారు. ఏపీ ఎంటీకే దర్బార్ పీఠాధిపతి మహమ్మద్ ఖాజామొహియుద్దీన్ మాట్లాడుతూ ఇస్లాం అంటే శాంతి అని ప్రతి ఒక్కరూ పరమత సహనం, సోదర భావం, ప్రేమతత్వాన్ని అలవర్చుకుని జగత్ ప్రవక్త చూపిన మార్గంలో నడవాలన్నారు. ఏపీఎంటీకే దర్బార్‌లో మహనీయులు ప్రవక్త జన్మదిన వేడుకలు సందర్భంగా గత ఐదు రోజుల నుంచి భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. అనంతరం కేక్ కట్ చేశారు. మసీదు ఇమామ్ ఎం.డీ భషీర్, ఎండీ జాఫర్ షరిష్, ఖాదర్ మొహియుద్దీన్, ఇస్మాయిల్, అబ్దుల్లా, ఖాదర్, జాఫర్, అసదుల్లా, సుభానీ, పలువురు పాల్గొన్నారు.

తిరువూరు: మిలాదున్ నబీ పర్వదినం శాంతి సామరస్యాలకు ప్రతీక అని తిరువూరు జామియా మసీదు ఇమాం మౌల్వీ రజ్వీ ఉద్బోధించారు. మహమద్ ప్రవక్త జన్మదిన సందర్భంగా మిలాదున్ నబీ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ముస్లింలు తోటివారితో సోదరభావం కలిగి ఉండాలని, సమాజ శ్రేయస్సుకాంక్షించి సేవాకార్యక్రమాలు నిర్వహించాలని రజ్వీ సూచించారు. పట్టణంలోని బిలాల్ మసీదు, కౌసర్ మసీదు, గానుగపాడు, రాజుగూడెం, ఆంజనేయపురం తదితర గ్రామాల్లోని మసీదుల్లో కూడా మిలాదున్ నబీ ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. తిరువూరులో ముస్లింలు శాంతి ర్యాలీ నిర్వహించారు.